GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

MEDIA

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 228 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : ఏప్రిల్ 02-2024 | పేజీలు : 3

## ఎయిర్ పోర్టుల్లోనూ విస్తృతంగా తనిఖీలు: సీఎస్



**టీ మీడియా, ఏప్రిల్ 1,హైదరాబాద్:**
రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలుపై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పోలీసుశాఖ, ఇతర విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. బేగంపేట, శంషాబాద్ విమానాశ్రయాల్లోనూ తనిఖీలు చేయాలని ఆదేశించారు. స్మగ్లర్లు ఉపయోగించే రహస్య మార్గాలపై నిఘా పెంచాలని అధికారులకు సూచించారు. నగదు అక్రమ రవాణా తదితర అంశాలపై ఇతర రాష్ట్రాల అధికారులతోనూ సమావేశాలు నిర్వహించినట్లు డీజీపీ రవి గుప్తా సీఎస్‌కు తెలియజేశారు. 85 సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు బృందాలను ఏర్పాటు చేశామన్న ఆయన.. గత 15 రోజుల్లో రూ.35 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరోవైపు సరిహద్దు చెక్‌పోస్టుల్లో రూ.5.19 కోట్లు స్వాధీనం చేసుకున్నామని వాణిజ్య పన్నుల కమిషనర్ సీఎస్‌కు వివరించారు. పరిశ్రమలు, గోదాములపై నిఘా పెంచాలని ఆమె అధికారులను ఆదేశించారు.



## లిక్కర్ కేసులో తీహార్ జైలుకు కేజ్రీవాల్

**15 రోజులు జ్యుడీషియల్ రిమాండ్**

**టీ మీడియా, ఏప్రిల్ 1, న్యూఢిల్లీ :**
మద్యం పాలసీ కేసు లో ఈడీ కస్టడీలో ఉన్న ఢిల్లీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కు కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. లిక్కర్‌స్కామ్‌లో 15 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ సోమవారం ఉదయం తీర్పు వెలువరించింది. ఈ కేసులో మార్చి 22న కేజ్రీవాల్‌ను అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రౌస్ అవెన్యూ కోర్టు ఆయనకు వారం రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగించింది. ఆ గడువు మార్చి 28న ముగియడంతో కోర్టులో హాజరుపరుచగా ఢిల్లీ సీఎంకు మరో మూడు రోజులు కస్టడీ విధించింది. కోర్టు విధించి ఈడీ కస్టడీ నేటితో ముగిసింది. దీంతో అధికారులు ఆయన్ని సోమవారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. భారీ భద్రత మధ్య ఆయన్ను కోర్టుకు తీసుకువచ్చారు. స్పెషల్ జడ్జి కావేరి బవేజా ముందు ఆయన్ను ప్రొడ్యూస్ చేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్‌కు కోర్టు రిమాండ్ విధించింది. ఏప్రిల్ 15 వరకూ జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ తీర్పు వెలువరించింది. ఢిల్లీ సీఎంను తీహార్ జైలుకు పంపాలని ఆదేశించింది. కోర్టుకు తీసుకువస్తున్న సమయంలో రిపోర్టర్లు కేజ్రీని ప్రశ్నించారు. ప్రధాని మోదీ చేస్తోంది దేశానికి మంచిది కాదు అని కేజ్రీవాల్ ఈ సందర్భంగా అన్నారు. అయితే, తనను అక్రమంగా అరెస్ట్ చేశారంటూ ఇప్పటికే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కేజ్రీవాల్ పిటిషన్ మంగళవారం విచారణకు రానుంది.


# రైతు చుట్టూ తెలంగాణ ఎన్నికల ప్రచారం

- ఎంపి బండిసంజయ్ రైతు దీక్ష
- 5న మాజీ సియం కెసిఅర్ పరిశీలినలు
- విమర్శలు తిప్పికొట్టే ప్రయత్నంలో కాంగ్రెస్ నేతలు



**టీ మీడియా, ఏప్రిల్ 1, హైదరాబాద్ :**
పార్లమెంటు ఎన్నికల ప్రచారం పూర్తిగా రైతుల చుట్టూ తిరుగుతుంది. ఇప్పుడు పంట చేతికి రావడంతో పాటు కొన్ని ప్రాంతాలలో పంటలు ఎండిపోయాయి. ఈఅంశాన్ని తెరపైకి తీసుకు వస్తున్నాయి విపక్షాలు. ఇప్పటికే ముఖ్యనేతలు ఎండిన పంటపొలాలను పరిశీలించారు. ఈనెల 5న మాజీ సియం కెసిఅర్ ఎండిన పంటపోలాలను సిరిసిల్ల, వేములవాడ, కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో పరిశీలించనున్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యకర్శి, కరీంనగర్ ఎంపి బండిసంజయ్ మంగళవారం కరీంనగర్ కలెక్టరెట్ ఎదుట రైతు దీక్ష చేపెట్టానున్నారు. ప్రతిపక్షాల తీరుపై అధికార పార్టీ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది.కరీంనగర్ లోకసభ ఎన్నికల వేడి మొదలైంది.. నామినేషన్లకు గడువు రాకున్నా నేతలు తమ ప్రచార అస్త్రాలన్నీ బయటికి తీస్తున్నారు. ఈ నియోజకవర్గంలో అధికంగా రైతులే ఉన్నారు. ఇప్పుడు పలు ప్రాంతాలలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. మరో పదిహేను రోజులలో పంటలు చేతికి రానున్నాయి. అయితే కండ్ల ముందే ఈ సమస్య ఉండడంతో దీనిపైనే దృష్టి పెట్టాయి ప్రతిపక్షాలు. ఇప్పటికే కరీంనగర్?లో బిజెపి నుండి ఎంపిగా పోటిచేస్తున్న బండిసంజయ్, బిఅర్ఎస్ నుండి పోటి చేస్తున్న వినోద్ కుమార్ ఎండిన పంటపోలాలని పరిశీలించారు. ఈ రెండు పార్టీలు కూడా సాగునీటి సమస్య?పై అందోళనలు నిర్వహించాయి. ఇప్పుడు రైతు సమస్యలపై మరింత ఫోకస్ పెట్టారు బిఅర్ఎస్ అధినేత, మాజీ సియం కెసిఅర్ఎన్నికల వేళ క్షేత్రస్థాయిలో పరిశీలనకి వెళ్తున్నారు. ఈనెల 5న కరీంనగర్ లోక్‌సభ పరిధిలో వేములవాడ, సిరిసిల్ల, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎండిపోయిన పంటపోలాలను పరిశీలించనున్నారు. అంతకంటే ముందు ఈనెల 2న రైతు సమస్యలపైన కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట బిజేపి నేత బండిసంజయ్ రైతుదీక్ష చేపెట్టానున్నారు. ఇప్పటికే మండలాల వారిగా బిజేపి నేతలు రైతు సమస్యలపైన అధికారులకు వినతిపత్రం సమర్పించారు. అంతేకాకుండా రైతుల కల్లాల వద్దనే నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బిజెపి పిలుపు నిచ్చింది. ఈ రెండు పార్టీలు రైతుల సమస్యల అధారంగానే ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. 10 రోజులలో వరి ధాన్యం ఐకెపి సెంటర్లకి రావడం, అమ్మడం లాంటి కార్యక్రమాలు కొనసాగుతాయి. అయితే అదనంగా క్వింటాల్?కి రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈరెండు పార్టీలు గళం విప్పుతున్నాయి.ప్రతిపక్ష పార్టీలకి ధీటుగానే అధికార పార్టీ సమాధానం చెబుతుంది. గత సంవత్సరం సరియైన వర్షాలు లేకపోవడం, వేగంగా ప్రాజెక్టుల్లో నీటి మట్టం తగ్గిపోవడం కారణంగా కరువు ఏర్పడిందని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు.

ఎన్నికల వేళా ప్రతిపక్ష పార్టీలు రైతు సమస్యలపైనా మాట్లాడుతున్నాయని చెబుతున్నారు. గత ప్రభుత్వం కారణంగానే రైతు సమస్యలు మరింత పెరిగాయని కాంగ్రెస్ నేతలు తిప్పికొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఈ మూడు పార్టీలు రైతుల వైపే చూస్తున్నారు.



## భారత్ ఆర్థికంగా స్వయం సమృద్ధి కావాలి

- ప్రధాని మోదీ

**టీ మీడియా, ఏప్రిల్ 1, ముంబై:**
రాబోయే పదేళ్లలో దేశం ఆర్థికంగా స్వయం సమృద్ధి కావాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. ఎందుకంటే ప్రపంచ దేశాల ప్రభావం భారత్‌పై పడకుండా ఉంటుందన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 90వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. మూడవ సారి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్కరికీ కావాల్సినంత పని దొరుకుతుందని అన్నారు. భారత స్వయంసమృద్ధి సత్తాను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాంకింగ్ రంగం లాభదాయకంగా మారిందన్నారు. గత పదేళ్లలో ప్రభుత్వం, ఆర్బీఐ తీసుకున్న చర్యల వల్ల క్రెడిట్ గ్రోత్ జరుగుతోందన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 2018లో 11.25 శాతంగా ఉన్న ఎన్పీఏలు, 2023 సెప్టెంబర్ నాటికి మూడు శాతానికి పడిపోయినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం బ్యాంకుల్లో 15 శాతం క్రెడిట్ గ్రోత్ నమోదు అవుతోందన్నారు. ఈ ప్రగతిలో ఆర్బీఐ కీలక పాత్ర పోషించినట్లు ప్రధాని మోదీ ప్రశంసించారు.

# పెబ్బేర్ మార్కెట్ యార్డ్‌లో భారీ అగ్నిప్రమాదం

- 70 వేల వరి ధాన్యం బస్తాలు, 40 లక్షల గోనె సంచులు దగ్ధం
- 10 కోట్ల రూపాయల నష్టం
- మంత్రి తుమ్మల ఆరా
- ప్రమాద స్థలికి చిన్న రెడ్డి





**టీ మీడియా, ఏప్రిల్ 01, వనపర్తి బ్యూరో : పెబ్బేర్**
వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ని వ్యవసాయ మార్కెట్ గోదాములో సోమవారం సాయంత్రం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ అగ్ని ప్రమాదంలో 70 వేల వరి ధాన్యం బస్తాలు, 40 లక్షల గోనె సంచులు దగ్ధమయ్యాయి.సుమారు 10 కోట్ల రూపాయల నష్టం జరిగినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ రాత్రి కి అదుపులోకి రాలేదు.మంటలు చెలరేగడానికి షార్ట్ సర్క్యూట్ కారణమా!, ఇంకా ఏమైనా కారణాలు ఉన్నాయా! పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఇది ఇలా ఉంటే ప్రమాద ఘటన పై మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆరా తీసారు.తక్షణమే అధికారులు సంఘటన స్థలం కు వెళ్లి చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. ఘటన పై సమగ్ర నివేదిక ఇవ్వాలి అని కోరారు.

**పెబ్బేర్ లో అగ్నిప్రమాదం పట్ల డాక్టర్ చిన్న రెడ్డి ఆందోళన**


**హుటాహుటిన పెబ్బేర్ కు అగ్నిమాపక సిబ్బందిని అప్రమత్తం**

పెబ్బేర్ మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలియగానే రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి గారు వెంటనే స్పందించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి అప్రమత్తం చేశారు. తక్షణమే అగ్నిప్రమాద సంఘటన స్థలానికి చేరుకొని తగిన చర్యలు తీసుకోవాలని చిన్నారెడ్డి గారు ఆ శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిప్రమాద సంఘటన జరిగిన విషయం తెలియగానే హైదరాబాద్ నుంచి హుటాహుటిన పెబ్బేర్ కు చిన్నారెడ్డి గారు చేరుకున్నారు. అగ్నిప్రమాదం సంభవించిన కారణాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటన పట్ల చిన్నారెడ్డి గారు ఆందోళన వ్యక్తం చేశారు..

## కేసీఆర్ మాటల్లో ఎలాంటి వాస్తవాలు లేవు: డిప్యూటీ సీఎం భట్టి



**టీ మీడియా, ఏప్రిల్ 1, న్యూఢిల్లీ :**
కేసీఆర్ మాటల్లో ఎలాంటి వాస్తవాలు లేవు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఢిల్లీలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. వాస్తవాలను దాచి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు కేసీఆర్. కాళేశ్వరంలో జరిగిన పొరపాటును కేసీఆర్ ఒప్పుకోవడం లేదు. పదేళ్లలో కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలోని అనేక సమస్యలకు బీఆర్ఎస్ పాలనే కారణం అన్నారు. ఎన్టీపీసీ తెచ్చానని కేసీఆర్ చెప్పుకుంటున్నారు. ఎన్టీపీసీ ప్రాజెక్ట్ అప్పుడే ఎందుకు ప్రారంభించలేదన్నారు. నీళ్ల గురించి, కాళేశ్వరం గురించి వాస్తవాలు చెప్పలేదు. యాదాద్రి ప్రాజెక్టు ఎప్పుడు ప్రారంభించారు..? ఎవరి వల్ల ఆలస్యం జరిగిందని ప్రశ్నించారు భట్టి. వ్యవస్థలను దారికి తీసుకొచ్చేందుకు మూడు నెలలుగా ప్రయత్నిస్తున్నాం. యాదాద్రి ప్రాజెక్ట్ నిర్మించిన స్థలమే కరెక్ట్ కాదన్నారు. నీ మైకు సరిగ్గా పని చేయకపోతే.. దానికి కరెంట్ పోయిందనడం కరెక్ట్ కాదన్నారు. ఇప్పుడు ఎన్టీపీసీ మొదలు పెడితే దాదాపు ఐదేళ్ల సమయం పడుతుందని భట్టి విక్రమార్క తెలిపారు.




## కాకతీయ తోరణాన్ని ముట్టుకుంటే వరంగల్ జిల్లా అగ్నిగుండమే

- ఎమ్మెల్యే హరీశ్‌రావు

**టీ మీడియా, ఏప్రిల్ 1, వరంగల్ :**
సీఎం రేవంత్ సర్కార్ కాకతీయ తోరణాన్ని ముట్టుకుంటే వరంగల్ జిల్లా అగ్నిగుండం అవుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హెచ్చరించారు. కాకతీయ తోరణం వరంగల్ జిల్లా ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని హరీశ్‌రావు పేర్కొన్నారు. వరంగల్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. వరంగల్‌లో వెయ్యి పడకల ఆస్పత్రికి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. మహబూబాబాద్, జనగామ, ములుగు, నర్సంపేట, భూపాలపల్లికి మెడికల్ కాలేజీలు ఇచ్చింది కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. అంతేకాకుండా వరంగల్ జిల్లాకు టెక్స్ టైల్ పార్కు, వెటర్నరీ యూనివర్సిటీ ఇచ్చాం. ఇవాళ రేవంత్ తెలంగాణ చిహ్నంలోని కాకతీయ తోరణం తీసేస్తా అంటున్నాడు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని అంటున్నాడు. కాకతీయ తోరణాన్ని ముట్టుకుంటే వరంగల్ జిల్లా అగ్ని గుండం అవుతుంది. కాకతీయ తోరణం వరంగల్ జిల్లా ప్రజల ఆత్మగౌరవ ప్రతీక. ఒక వేళ ఆ చిహ్నంలో కాకతీయ తోరణం తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా భూస్థాపితం చేస్తారు వరంగల్ జిల్లా ప్రజలు. రేవంత్ రెడ్డి ఏదో ఒక రకంగా కేసీఆర్ మీద అపవాదులు వేయాలని చూస్తున్నారు అని హరీశ్‌రావు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ రచ్చగ వాలంటీర్ల వ్యవహారం

- ఈసీ ఆదేశాలపై వైసీపీ వర్సెస్ ప్రతిపక్షాలు
- హైకోర్టులో కేసులు, ఫిర్యాదులు




**టీ మీడియా, ఏప్రిల్ 1,అమరావతి:**
ఆంధ్రప్రదేశ్?లో ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ రోజుకో వ్యవహారం అధికార, ప్రతిపక్షాల మధ్య వివాదానికి దారి తీస్తోంది. ఎన్నికల కమిషన్ వేదికగా వైసీపీ, టీడీపీ ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. కొన్నాళ్ల క్రితం వరకు ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని రెండు పార్టీలు విమర్శలు చేసుకున్నాయి. తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేస్తున్నారంటూ రెండు పార్టీలు విమర్శలు చేసుకున్నాయి. ఆ తర్వాత వాలంటీర్ల వ్యవహారంపై వరుసగా ఎన్నికల కమిషన్?కు తెలుగుదేశం పార్టీ ఫిర్యాదులు చేస్తూ వస్తోంది. తాజాగా మరోసారి వలంటీర్ల వ్యవహారంపై కేంద్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలు ఇప్పుడు రాష్ట్రంలో వైసీపీ వర్సెస్ ప్రతిపక్షాలు అన్నట్లు మారిపోయింది. వృద్ధులను ఇబ్బంది పెట్టేలా టీడీపీ చర్యలంటున్న వైసీపీ.. కాదు, డబ్బులు లేనందునే మాపై ఆరోపణలు అంటోంది టీడీపీ. పెన్షన్ల పంపిణీపై కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలు రాజకీయ దుమారాన్ని రేపాయి. టీడీపీ–బీజేపీల బినామీ సంస్థతో ఈసీకి ఫిర్యాదు చేయించడంతోనే అంతా జరిగిందనేది వైసీపీ వాదన. ఎప్పటి మాదిరిగానే పెన్షన్లు పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టాలంటూ ప్రతిపక్షాల విమర్శలతో ఎన్నికల ముందు కాకమరింత పెరిగింది.వాలంటీర్ల విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రంలో రాజకీయ వేడి మరింత పెంచేశాయి. సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ సంస్థ ఇచ్చిన ఫిర్యాదుతో వాలంటీర్ల విషయంలో కీలక ఆదేశాలు జారీ చేసింది సీఈసీ. వాలంటీర్లపై ఎన్నికల సమయంలో ఆంక్షలు విధిస్తూ ఆదేశాలిచ్చింది. ఎలాంటి ప్రభుత్వ పథకాలకు సంబంధించిన నగదును వాలంటీర్లతో పంపిణీ చేయించవద్దని ఏపీ సీఈఓకు సర్కులర్ పంపింది. పెన్షన్ల పంపిణీతో సహా ఎలాంటి పథకాల్లోనూ వాలంటీర్ల జోక్యం లేకుండా చూడాలని పేర్కొంది. అంతేకాదు వారి వద్ద ఉన్న మొబైల్, ట్యాబ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా ఎన్నికల కోడ్ ముగిసే వరకు అధికారులు హ్యాండ్ ఓవర్ చేసుకోవాలని తెలిపింది. ఆయా పథకాల పంపిణీకి సంబంధించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. సీఈసీ ఆదేశాలు అధికార, ప్రతిపక్షాల మధ్య మాటలయుద్ధానికి దారితీశాయి. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్ల నియామకం జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వం అందించే సామాజిక పెన్షన్లను ప్రతినెలా ఒకటో తేదీనే స్వయంగా లబ్దిదారుల ఇంటికి వెళ్లి వాలంటీర్లు అందించేలా ఏర్పాట్లు చేసింది. సుమారు 66 లక్షల పెన్షన్ దారులకు ఇంటింటికీ వెళ్లి అందించడంతో పాటు మొదటి మూడు రోజుల్లోనే పెన్షన్ల పంపిణీ పూర్తి చేసేలా సర్కార్ చర్యలు చేపట్టింది.

మిగతా 3లో

## పరిశ్రమలు తీసుకొస్తా.. ఉద్యోగాలు ఇస్తా

- నారా లోకేష్



**టీ మీడియా, ఏప్రిల్ 1, మంగళగిరి :**
" ప్రజా సేవచేయాలనే మంగళగిరి వచ్చా.. గత ఎన్నికల్లో ఓడిపోయినా ఐదేళ్లుగా ప్రజల వెన్నంటే ఉంటున్నా.. నేను చేసిన మంచిపనులు చూసి గెలిపించండి"అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం తాడేపల్లి శ్రీచక్ర అపార్ట్ మెంట్ వాసులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%""% పదేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి ఒక్క పనిచేయలేని ఎమ్మెల్యే ఆర్కే అసమర్థుడని, ఎన్నికలు రావడంతో నిన్న ఒక అపార్ట్ మెంటుకు వెళ్లి మంగళగిరి నియోజకవర్గానికి పరిశ్రమలు, ఐటీ సంస్థలు రావని అబద్ధాలు చెబుతున్నారని చెప్పారు. ఇంతకంటే సిగ్గుచేటైన విషయం మరేదైనా ఉంటుందా అని మండిపడ్డారు. కాంటినెంటల్ కాఫీ, కోకోకోలా యూనిట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎన్నికల తర్వాత అధికారంలోకి రాగానే ఈ ప్రాంతానికి పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని లోకేష్ చెప్పారు. తాను ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు మంగళగిరి ఆటోనగర్ కి పరిశ్రమలు, ఐటీ సంస్థలు తీసుకువచ్చానని గుర్తు చేశారు. ఆదివారం టిడ్కో ఇళ్ల వద్ద ప్రచారానికి వెళ్లినప్పుడు అక్కడ ఐటీ పార్క్ లో ఏర్పాటు చేసిన ఐటీ పరిశ్రమల సముదాయంతో సెల్ఫీ ఛాలెంజ్ కూడా చేశానని చెప్పారు. ఆర్కే చేతగాని చర్యల కారణంగా మంగళగిరి యువత ఉద్యోగాలు, ఉపాధి కోసం హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వెళ్లే పరిస్థితి నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వంలో మంగళగిరిని దక్షిణ భారత్?లోనే గోల్డ్ హబ్ గా చేసి 50వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం అని లోకేష్ వివరించారు.

# మలుపు వద్ద రక్షణ దిమ్మెలు ఏర్పాటు చేయాలి

- పొంచి ఉన్న పెను ప్రమాదం
- ప్రమాద అంచుల్లో వాహనదారులు

**టీ మీడియా, ఏప్రిల్ 1, మహానంది:**

నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల అడవి ప్రాంతంలోని రోడ్డు ప్రమాదాల్లో రహదారి అంచుల రక్షణ వాహనాల ఢీకొని పడిపోయిన దిమ్మెలను వాటి స్థానంలో వెంటనే దిమ్మెలను మరమ్మతులు చేసి నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు. సందర్భంగా వాహనదారులు మాట్లాడుతూ ఈ రహదారి గుండా ప్రతినిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారని, దొరబావి వంతెన, చింతమాను మలుపు, దిమ్మెల మలుపు అంచుల వద్ద పడిపోయిన రక్షణ దిమ్మెలు లేకపోవడంతో, పెను ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, రాత్రి వేళల్లో అవి కనపడక మృతి ఒడిలోకి వెళ్లే అవకాశాలు మేండుగా ఉన్నాయని, వాహనదారులు ప్రజలు వాపోతున్నారు. కొత్త వారు మరింత జాగ్రత్త తీసుకోకుండా ఈ రోడ్ల పై ప్రయాణం చేస్తే ప్రమాదం నుంచి తప్పించుకోలేరనడంలో అతిశయోక్తి లేదు. ఈ రహదారుల్లో రోజు ప్రముఖుల ప్రయాణం చేస్తుంటారు. అంతేకాకుండా ఈ రోడ్ల మీదుగా నిత్యం ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏదో ఒక పని పై ప్రయాణం చేస్తూనే వుంటారు. అయినా వారికి మలుపుల వద్దా పడిపోయిన రక్షణ దిమ్మెలు కనిపించకపోవడం శోచనీయం. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారి అంచుల్లో పడిపోయిన రక్షణ దిమ్మెలను వెంటనే మరమ్మత్తులు చేయించి, వాటి స్థానంలో కొత్తవి నిర్మించాలని కోరుతున్నారు.





## ఆదివాసీ మహిళకు జరిగిన అవమానాన్ని ఖండిస్తున్నా : మంత్రి సీతక్క

**టీ మీడియా, ఏప్రిల్ 1, హైదరాబాద్ : :**



బిజెపి అగ్రనేత, మాజీ ఉప ప్రధాని ఎల్ కె.అద్వానీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను ప్రదానం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం స్వయంగా అద్వానీ ఇంటికి వెళ్లి అవార్డును అందజేసిన సంగతి తెలిసిందే. వయోభారం, అనారోగ్య కారణాలతో అద్వానీ శనివారం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవానికి హాజరు కాలేకపోవడంతో రాష్ట్రపతే స్వయంగా అద్వానీ ఇంటికి వెళ్లి ఆయనకు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడి, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో పాటు అద్వానీ కుటుంబ సభ్యులు పాల్గన్నారు. అయితే, అద్వానీకి భారతరత్న పురస్కారం ప్రదానం సందర్భంగా తీసిన ఒక ఫొటోపై మంత్రి సీతక్క ఎక్స్ (ట్విటర్) వేదికగా ధ్వజమెత్తారు. ఆ ఫొటోలో ప్రధాని మెడి, అద్వానీ కుర్చీలపై కూర్చొని ఉండగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాత్రం నిలబడి ఉన్నారు. ఈ ఫొటోపై సీతక్క స్పందిస్తూ.. "భారతదేశంలో నియంత పాలనకు ఈ ఫొటో చక్కటి ఉదాహరణ. ఓ ఆదివాసీ మహిళకు జరిగిన ఈ ఘోర అవమానాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను" అని అన్నారు. ఇదే విషయమై ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కూడా స్పందిస్తూ.. 'ప్రధాని మోడి గారు.. ఆదివాసీ అంటే చులకనా ? రాష్ట్రపతి పదవి అంటే చులకనా ? లేక ప్రజాస్వామ్యం అంటేనే చులకనా ?' అని ఎక్స్‌లో ప్రశ్నించింది. కాగా, వయోభారం వల్ల అద్వానీ కూర్చోవచ్చుగానీ.. రాష్ట్రపతి నిల్చున్నప్పుడు ప్రధాని మోడి కూర్చోవడమేమిటని ఇప్పటికే పలువురు సోషల్ మీడియా ద్వారా విమర్శలు గుప్పిస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాల లోనే చదివించాలి

- హెచ్ఎం వంశీ మోహనాచార్యులు

**టీ మీడియా, ఏప్రిల్ 1, ధర్మారం :**



మండలంలొని రచ్చపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు వినుత్నంగా ప్రచారం నిర్వహించారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల లొనె చదివించాలని, సోమవారం ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి తమ పిల్లలను గవర్నమెంట్ బడులల్లో చదివించాలని పిల్లలకు మెరుగైన విద్యను అందిస్తున్నామని సర్కారు బడుల్లో ప్రభుత్వం కల్పిసున్న వసతులను విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందిస్తున్నామని,తమపై నమ్మకంతో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తే వారికి నాణ్యమైన విద్యా బోధన అందించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దుతామని హెడ్ మాస్టర్ వంశీ మెహనాచార్యులు ఉపాధి కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంపత్, లక్ష్మణ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ తాళ్లపెల్లి ప్రమీల,దేవి అరుణ వీరేషం,ఉపాధి హామీ కూలీలు, పాల్గొన్నారు.

## ఉత్పత్తి లక్ష్యాలను సాధించిన ఆర్కేపి సిఎస్పీ కార్మికులు

- కార్మికులను అభినందించిన ఏఐటీయూసీ నాయకులు

**టీ మీడియా, ఏప్రిల్ 1, రామకృష్ణాపూర్ :**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ సిఎస్పీలో మంగళవారం ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ,వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య ,ఫిట్ సెక్రటరీ హరి రామకృష్ణ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎస్పీకి ఇచ్చిన లక్ష్యాన్ని 22 లక్షల టన్నుల బొగ్గు రవాణా వారం రోజుల ముందుగానే పూర్తి రక్షణతో ఉత్పత్తి లక్ష్యాలను సాధించినందుకు కార్మికులకు ఏఐటీయూసీ నాయకులు అభినందనలను తెలియజేస్తూ అలాగే 2018లో ఆరు రేకులతో రికార్డు సృష్టించిన సిఎస్పీ కార్మికులు 2024లో ఏడు రేకుల బొగ్గు ఉత్పత్తి చేసి ఆ రికార్డును వాళ్ళే తిరగరాశారు. కావున సింగరేణి యాజమాన్యం స్పందించి గత సంవత్సరం మాదిరిగానే ఇప్పుడు కూడా కష్టపడ్డ కార్మికులందరికీ బహుమతులు ఇవ్వాలని సెంటర్ సెక్రటరీ అక్బర్ ఆలీ అన్నారు. అలాగే సీఎస్పీలో ప్లేడేలు అందరికీ సమానంగా రావట్లేదని కార్మికులందరూ వాపోతున్నారని అందరికీ సమానంగా ప్లెడేలు వచ్చేటట్టు యాజమాన్యం దృష్టి సారించాలని కోరారు. వేసవి కాలంలో నీటి సమస్యను పరిష్కరించాలని ,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కార్మికులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కమిటీ నాయకులు సీతారామారావు, కృష్ణస్వామి,చొప్పదండి స్వామి,మేడ సంపత్,మండల శ్రీనివాస్, ఆవుల మల్లమ్మ ,జే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న మంత్రి..

- అవినీతిపై ప్రత్యేక దృష్టి సారిస్తం..
- మంత్రి కొండ సురేఖ..

**టీ మీడియా, ఏప్రిల్ 1,వేములవాడ:**

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజే శ్వర స్వామివారిని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కుటుంబ సభ్యులు సోమ వారం దర్శించుకున్నారు. మంత్రి కొండా సురేఖకు ఆలయ అర్చక బృందం, అధికా రులు ఘనంగా స్వాగతం పలికారు. అంతకుముందు వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. మంత్రి కుటుంబ సభ్యులు రాజన్నకు కోడె ముక్కులు చెల్లించుకుని గర్భ గుడిలో కొలువుదీరిన శ్రీ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకు న్నారు. ఆలయ అర్చక బృందం సురేఖ కుటుంబ సభ్యు లకు ఆశీర్వచనం గావించారు. ఆలయ అధికారులు మంత్రి కుటుంబ సభ్యుల లకు స్వామి వారి ప్రసాదం చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.

### దేవాలయాల్లో అవినీతిపై ప్రత్యేక దృష్టి సారిస్తం..

రాష్ట్రంలోని దేవాలయాల్లో అవినీతి ఆరోపణలు, దేవాలయ భూముల పై ప్రత్యేక దృష్టి సారించి అవినీతి పాల్పడే అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. దేవాలయ భూములను ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దేవాలయాల్లో అవినీతి అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపి శాఖ



పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ మధ్యనే రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వీటిడిఏ అధికారులతో సమావేశం జరిపి దేవాలయ అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లుగా తెలిపారు. యాదగిరిగుట్ట మాదిరిగానే వేములవాడ రాజన్న క్షేత్రాన్ని ఆగమ శాస్త్రం ప్రకారం, శృంగేరి పీఠాధిపతుల సూచన మేరకు అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ , కౌన్సిలర్లు ఇప్ప పూల అజయ్, పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగారం వెంకటస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు చిలక రమేష్, సంఘ స్వామి యాదవ్, వస్తాది కృష్ణ ప్రసాద్ గౌడ్, పుల్కం రాజు, పులి రాంబాబు గౌడ్, తూమ్ మధు , ముంజ ఉమేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండలం ఇన్చార్జిగా పెద్దిరాజు

**టీ మీడియా, ఏప్రిల్ 1, వనపర్తి బ్యూరో :**



బిజెపి జిల్లా అధ్యక్షునిగా డి. నారాయణ నియమితులైన తర్వాత వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రెండు మున్సిపాలిటీలకు ఏడు మండలాలకు మండల ఇన్చార్జిలను ప్రకటించిన జాబితాలో వనపర్తి రూరల్ మండలం ఇంచార్జిగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్ఛార్జి పెద్దిరాజును నియమించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జిగా నియమితులైన పెద్దిరాజు మాట్లాడుతూ వనపర్తి యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి, బిజెపి ప్రధాన కార్యదర్శి, రెండు పర్యాయాలు మండల అధ్యక్షునిగా ప్రస్తుతం జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నా సేవలను గుర్తించి వనపర్తి రూరల్ మండలం ఇన్చార్జిగా నియమించిన జిల్లా అధ్యక్షులు డి.నారాయణకి, రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, మండల ఇన్చార్జిగా మండల అధ్యక్షులు మండలంలోని సీనియర్ నాయకులను సమన్వయం చేసుకుంటూ జిల్లా, రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేస్తూ వనపర్తి రూరల్ మండలంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సమస్యల సాధనకై కృషి చేస్తానని పేర్కొన్నారు.



## దేవాలయ భూములను కాపాడుతాం

- మంత్రి కొండా సురేఖ

**టీ మీడియా, ఏప్రిల్ 1, రాజన్న సిరిసిల్ల :**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి దర్శించు కున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు మంత్రికి అర్చకులు ఘన స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో దేవుడి మాన్యాలు కబ్జాకు గురయ్యాయని తెలిపారు. సర్వే నంబర్ల ద్వారా దేవాలయాలకు హద్దులు గుర్తించి కాపాడుతామని మంత్రి పేర్కొన్నారు.

## పోగొట్టుకున్న బంగారు ఉంగరం అందజేత

**టీ మీడియా, ఏప్రిల్ 1, మహానంది:**



మహానంది పుణ్యక్షేత్రానికి దైవదర్శనానికి వచ్చి కోనేరులో పుణ్య స్నానం ఆచరిస్తూ పోగొట్టుకున్న బంగారు ఉంగరాన్ని బాధితుడికి అప్పగించారు. సోమవారం గిద్దలూరు గ్రామానికి చెందిన శివకుమార్ వారి కుటుంబంతో కలిసి కోనేరులో స్నానం ఆచరిస్తుండగా బంగారు ఉంగరం నీటిలో పడిపోయింది. ఈ విషయాన్ని అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డు బాలుడు కి తెలియజేయగా వారు, స్థానిక గిరిజన యువకులతో వెతికించి ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా భక్తుడికి అందజేశారు. ఈ సందర్భంగా భక్తుడు శివకుమార్ సంతోషంతో, దేవస్థానం ఈవో,అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



## అఖిల భారత యాదవ మహాసభ యూత్ రాష్ట్ర కార్యదర్శిగా ఎలుక రాజు నియామకం

**టీ మీడియా, ఏప్రిల్ 1, ఎండపల్లి :**

ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామానికి చెందిన ఎలుక రాజు ను,అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు, రాష్ట్ర అధ్యక్షుడు ఐలబోయిన రమేష్ యాదవ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎలుక రాజు మాట్లాడుతూ తన పైన వున్న నమ్మకాన్ని వుంచి, నియామకానికి సహకరించిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబురావు యాదవ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్,నాయకులు జెకె శేఖర్ యాదవ్,మారం తిరుపతి యాదవ్, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, బిసవేణి ముఖేష్ యాదవ్,ఎలుక భగవాన్ యాదవ్, జంగ మహేందర్ యాదవ్ లకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశాడు.

## వ్యవసాయ ఉత్పత్తిని పెంచేందుకే ఆర్ఎఫ్సిఎల్ ఏర్పడింది

**టీ మీడియా, ఏప్రిల్ 1, గోదావరిఖని:**



ఆర్ ఎఫ్ సి ఎల్ అనేది దేశంలో వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం కోసం రైతులకు సరసమైన ధరలకు తగినంత మరియు సకాలంలో యూరియాను అందించడానికి "మేక్ ఇన్ ఇండియా" చొరవతో భారత ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు మరియు ఇది పౌరులందరికీ ఆహార భద్రత కల్పించే దిశగా భారతదేశాన్ని తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ముఖ్యమైన కార్యనిర్వాహణ అధికారి సుధీర్ కుమార్ జా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ ఎఫ్ సి ఎల్ తన వాణిజ్య ఉత్పత్తిని 22 మార్చి 21న ప్రారంభించి 20 22న భారత ప్రధానమంత్రి ద్వారా దేశానికి అంకితం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023 -2024 లో ఆర్ ఎఫ్ సి ఎల్ తెలంగాణ మరియు పొరుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు 11.19 లక్షల మెట్రిక్ టన్నుల వేపపూతతో కూడిన యూరియాను పంపించిందన్నారు ఇందులో తెలంగాణకు 44 58 61.89 మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్కు 15 3383.94 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 18 3070.44 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 78 745.23 మెట్రిక్ టన్నులు, చతిస్గఢ్ కు 85862.07 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 99006.03 మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్ కు 7403.94 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా చేయడం జరిగిందన్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ శక్తి వినియోగం 5.0 జి సి ఏ ఎల్ / మెట్రిక్ టన్నులు యూరియా యొక్క ఉత్తమ శక్తి వినియోగ గణాంకాలు కూడా సాధించింది అన్నారు. ఈ సందర్భంగా సంస్థ పూర్తిస్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని మరియు 1119753.54 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించడంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు,ఆర్ ఎఫ్ సి ఎల్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సుధీర్ కుమార్ జ అభినందనలు తెలిపారు. అలాగే సంస్థకు మద్దతుగా ఉన్నరాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి కేంద్ర ఎరువుల రసాయనాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

- మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

**టీ మీడియా, ఏప్రిల్ 1, పటాన్చెరువు :**



నియోజకవర్గంలోని గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలను కోరారు. పటాన్చెరు అసెంబ్లీ పరిధి బొల్లారంలో కాంగ్రెస్ నేతలు, ప్రజా ప్రతినిధులను మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. బొల్లారంలోని కౌన్సిలర్ చంద్రారెడ్డి ఇంటికి వెళ్లి కలిసిన నీలం మధు ఎన్నికల వేళ అనుసరించాల్సిన దానిపై నాయకులతో మధు చర్చించారు. గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరిని కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐఎన్టియుసి జిల్లా ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, కౌన్సిలర్లు వరప్రసాద్ రెడ్డి, చంద్రయ్య, గోపాలమ్మ, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజగోపాల్, చక్రపాణి, సంపత్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి ప్రెసిడెంట్ శివ సాయి, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులకు నీలం మధు ప్రత్యేకంగా శాలువాలు కప్పి వారిని సన్మానించారు. పార్లమెంటులో వాయిస్ వినిపించాలి కౌన్సి లర్ చంద్రారెడ్డి పార్లమెంటులో నీ వాయిస్ ను వినిపించాలని మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుతో బొల్లారం మున్సిపాలిటీ కౌన్సి లర్ చంద్రారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పటాన్ చెరు అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని బొల్లారంకు చేరుకున్న నీలం మధు చంద్రారెడ్డి ఇంట్లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా మాట్లాడారు. మీ దయ సహాయ సహకారాలు ఉంటే తప్పకుండా పార్లమెంట్లో అడుగు పెడతానని మధు అన్నారు.

## మహానందిలో ఉగాది పంచాంగ పుస్తక ఆవిష్కరణ

**టీ మీడియా, ఏప్రిల్ 1, మహానంది:**



ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో మహానంది దేవస్థానం తరపున ప్రచురించిన శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగ పుస్తకాలను ఆలయ ఈవో కాపు నిర చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని మాట్లాడుతూ సశాస్త్రీయ తిథి,వార, నక్షత్ర, యోగ,కరుణాల గణనతో పాటు పండుగలు పర్వదినాల వివరాలు, అనేక వాస్తు,మహూర్త విషయాల సమాహారంతో శ్రీ మహానంది దేవస్థాన సిద్ధాంత పంచాంగమును ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి సమర్పణలో ప్రముఖ సిద్ధాంతి గారైన బ్రహ్మ శ్రీ తంగిరాల వెంకట కృష్ణ ప్రపూర్ణ సిద్ధాంతి (తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన సిద్ధాంతి) చే వ్రాయబడినదన్నారు. ఆలయ ఈవో మాట్లాడుతూ.. పండుగలు, పర్వాలు, వారోత్సవ, మాసోత్సవ, సంవత్సరోత్సవాలను మహానంది దేవస్థానం వేదపండితులు చెండూరి రవిశంకర్ అవధానిచే నిక్షిప్తం చేయడమైనది అన్నారు. నంద్యాల శ్రీ వీరభద్రస్వామి షాపింగ్ మాల్ యజమానులు పవన్ కుమార్ సహకారంతో ముద్రించబడినదని, ఈ నెల 9 వ తేదీన మహానంది క్షేత్రంలో జరిగే, ఉగాది పండుగ రోజున పంచాంగ శ్రవణం, అందరికీ పంచాంగ సమర్పణ చేయబడునన్నారు.

## మార్వాడీ కమిటీ నాయకులతో బేటీ

- అయిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు

**టీ మీడియా, ఏప్రిల్ 1, పటాన్చెరు :**



పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ లోని మార్వాడి కమిటీ నాయకులతో నీలం మధు బేటీ అయ్యారు, ఈసందర్భంగా ఇస్నాపూర్ మార్వాడీల కమ్యూనిటీ కి సంబంధించిన సమస్యలపై చర్చించి వాటి పరిష్కారినికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. మార్వాడిలు అంతా కూడా మీ వెంటే ఉంటామని మధుకి భరోసా ఇచ్చారు. అనంతరం మార్వాడి సాంప్రదాయం ప్రకారం నీలం మధుకి తలపాగాను బహుకరించారు. కమ్యూనిటీ నాయకులు రామలాల్, మల్ రామ్, బలరాం, రాజు నీలం మధును శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## పని చేసే వారికే ప్రజల ఆదరణ

- సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్

**టీ మీడియా, ఏప్రిల్ 1, వనపర్తి బ్యూరో :**



చిత్త శుద్ధితో పని చేసే వారిని ప్రజలు గొప్పగా ఆదరిస్తారని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. విద్యుత్ శాఖలో మూడు దశాబ్దాలకు పైగా ఎఎఇగా పని చేసి ఆదివారం పదవీ విరమణ చేసిన సరెడ్డి కొండారెడ్డిని సాహితీ కళా వేదిక ప్రతినిధులు సోమవారం వనపర్తిలో ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగ విధులను అంకిత భావంతో నిర్వహిస్తూ తమ సేవలను ప్రజా బాహుళ్యానికి చేరువ చేసిన వారిని ప్రజలు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని, వారి పనితీరు ఇతరులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని అన్నారు. అలా కొండారెడ్డి తమ 32ఏళ్ల ఉద్యోగ జీవితంలో నీతి నిజాయితీతో పనిచేసిన అధికారి అని శంకర్ గౌడ్ కొనియాడారు. ఈనాటి కార్యక్రమంలో కళా వేదిక సభ్యులు బైరోజు చంద్ర శేఖర్, బండారు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ఎస్.చంద్ర శేఖర్, గణేశ్ కుమార్, మద్దిలేటి, మహిపాల్ రెడ్డి, గణేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**టీ మీడియా, ఏప్రిల్ 1, ధర్మపురి :**



ధర్మపురి విప్ లక్ష్మణ్ కుమార్ తన పుట్టినరోజు సందర్బంగా సోమవారం ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఎమ్మెల్యే కు అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గజమాలతో సత్కరించి క్యాంపు కార్యాలయంలో లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి డిజే చప్పుళ్లతో ఆట పాటలతొ అభిమానులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

